చేతిపంపుల ఏర్పాటుకు శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి తోట

ప్రజాశక్తి-మండపేట

స్థానిక గొల్లపుంత కాలనీలోని టిడ్కో గృహ సముదాయం వద్ద కాలనీ వాసుల సౌకర్యార్థం ఏర్పాటుచేసే చేతిపంపులకు ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజా బాబులు కాలనీ వాసులతో కలిసి మంగళ వారం శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిధులు రూ.30 లక్షలతో 110 చేతుపంపులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, కౌన్సిలర్లు కొవ్వాడ బేబీ అప్పన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై కొనసాగుతున్న దాడులు

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు
- 'దళిత హక్కులు, సామాజిక న్యాయం' పై జిల్లా స్థాయి సదస్సు

సమావేశంలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

సమావేశంలో పాల్గొన్న దళిత ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-అమలాపురం

డబ్బై అయిదేళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో దళితులపై దాడులు, అత్యాచారాలు సాగుతూనే ఉన్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో అమలాపురం స్థానిక ఎంప్లాయీస్ హోం నందు దళిత హక్కులు, సామాజిక న్యాయంపై జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. సదస్సుకు దళిత నాయకులు పెయ్యిల పరుశురాముడు అధ్యక్షత నిర్వహించారు. ముఖ్య అతిథిగా హజరైన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ మణిపూర్‌లో జరగిన ఘటనలు యావత్ భారతాన్ని తలదించుకునేలా చేసిందన్నారు. మణిపూర్ ఘటనలపై ప్రధానమంత్రి మోదీ మాట్లాడకపోగా దాడులు చేసిన ద్రోహులకు రక్షణ కల్పించడం అత్యంత సిగ్గు చేటన్నారు ఈ ఘటనలను మన రాష్ట్ర పాలక వర్గాలు ఖండించకపోవడం దారుణంగా ఉందన్నారు. దళితులను ఆదిపత్య కులాలు, పాలక పార్టీలకు ఓటు బ్యాంక్‌గా చూస్తున్నాయి తప్ప వారిని మనుషులుగా చూడడం లేదన్నారు. బిజెపి కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్‌ప్లాన్ చట్టాన్ని రద్దు చేసిందనీ రిజర్వేషన్లను అమలు చేయకుండా అనేక ప్రయత్నాలు చేస్తున్నదనీ లౌకిక రాజ్యాంగానికే ప్రమాదం పొంచి ఉందన్నారు. మన రాష్ట్రంలో కూడా రోజురోజుకు దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. దళితుల హక్కులను పాలక వర్గాలు కాలరాస్తున్నాయి. దళితులకు భూపంపిణీ చేయడానికి వచ్చిన భూ చట్టాలను, 9/77 అసైన్డ్ చట్టాలను కాలరాసి దళితులకు భూమి లేకుండా చేస్తున్నదనీ భూస్వాముల పక్షాన ప్రభుత్వం నిలబడుతుందనీ ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా దళితులకు ద్రోహం చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో దళితుల హక్కులు, సామాజిక న్యాయం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టామన్నారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 29న విజయ వాడలోని ధర్నాచౌక్ వద్ద భారీ ధర్నా చేపట్టనున్నామని ఈ ఆందోళన పోరాటంలో దళిత ప్రజాసంఘాలు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సంతకాల సేకరణ అన్ని మండలాలలో బైక్ ర్యాలీలు నిర్వహించాలని రెండురోజుల పాటు జీపుజాతాలు నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కార్యక్రమంలో దళిత ప్రజాసంఘాల నాయకులు పినిపే రాధాకష్ణ, వడ్డి నాగేశ్వరరావు, అమలదాసు బాబూరావు, యలమంచిలి బాలరాజు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దోనిపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎస్.తులసీరావు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు జనిపల్లి సత్యనారాయణ, అబ్బులు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జి.హరీష్, జి.మురళీ, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాము బాలయ్య, దైవవాణి, ఇసుకుపట్ల మంగాదేవి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, బుంగ సత్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్, టి .మోహనరావు, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు ఇవీ..

- ఎస్‌సి, ఎస్‌టి ఉప ప్రణాళికా చట్టం ప్రకారం బడ్జెట్లో పక్కదారీ పట్టించిన నిధులను తిరిగి కేటాయించి ఖర్చుచేయాలి.
- ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుకార్చే 41 సిఆర్‌పిసి ప్రకారం బెయిల్ ఇవ్వడాన్ని వ్యతిరేకించాలి
- ఎస్‌సి, ఎస్‌టిలపై దాదులు, హత్యలు, మహిళలపై అత్యాచారాల కేసులను విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుచేయాలి.
- జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి. ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి సంఘాలకు కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించాలి.
- కులవివక్షత, అంటరానితనం పై ప్రభుత్వమే ప్రచార క్యాంపెయిన్ నిర్వహించాలి. టోల్ ఫ్రీ నెంబర్ పెట్టాలి.
- డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.
- బిజెపి మతోన్మాద శక్తులు, మనువాద రాజ్యాంగం అమలుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొడదాం.
- అన్ని సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం కొనసాగించాలి.
- దళితులకు శ్మశాన స్థలాలు లేని గ్రామాలను గుర్తించి సిసిఎల్ఎ 2.10.2022న ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం కేటాయించాలి
- శ్మశానాల కై ఇచ్చిన జిఒ 1235 అమలుకు కృషి చేయాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి.
- దళితులను హత్య చేసిన, శాశ్వత వికలాంగులను చేసిన వ్యక్తి లేదా వ్యక్తుల యొక్క ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు నష్టపరిహారం ఇచ్చే విధంగా చట్టాన్ని రూపొందించాలి.
- జాతీయ నూతన విద్యా విధానం అమలు వల్ల దళిత విద్యార్థులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం వచ్చింది. నిర్బంధ ఉచిత విద్య హక్కు చట్టం ప్రకారం దళిత విద్యార్థులు చదువుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలి. మూతపడ్డ పాఠశాలలను తెరిపించాలి.
- .డప్పు కళాకారులు, చర్మకారులకు 45 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలి. పెన్షన్ను 5 వేలకు పెంచాలి.
- అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 3 సెంట్ల ఇంటి స్థలం, 2 ఎకరాల సాగుభూమి కేటాయించాలి. పక్కా గృహ నిర్మాణానికి రూ.5లక్షలకు పెంచాలి.
- కోనేరు రంగారావు సిఫార్సులను అమలుచేయాలి. భూస్వాముల ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములు తీసుకొని పేదలకు పంచాలి.
- అసైన్డ్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలి,
- రాయసీమ జిల్లాల్లో వ్యశానాల్లో పని చేస్తున్న కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి.
- రాష్ట్రంలో వ్యాన్ బిఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించాలి. విదేశీ విద్యోన్నతి నిధులు పెంచి ఆరులందరికి శిక్షణ తరగతులు నిర్వహించాలి.
- ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందాం. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి.
- దళిత, గిరిజనులకు ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 300 యూనిట్లకు పెంచాలి.
- కాటికాపరులు, స్కావెంజర్ల సమస్యలు పరిష్కరించాలి.

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియను పారదర్శకంగా రూపొందిం చాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అసెంబ్లీ నియోజక వర్గాల వారీ ఓటర్ నమోదు అధికారులను ఆదేశించారు. మంగళవారం వెలగపూడి నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓ టర్ జాబితా సంక్షిప్త సవరణ ప్రక్రియ సంబంధించి క్లైయిమ్; అభ్యంత రాల పరిష్కారం, మరణించిన వలసలు వెళ్లిన వారి ఓట్లు జాబితాలో తొలగింపు, ఓటర్ జాబితాలో గుర్తించిన తప్పులు తొలగింపు సరిదిద్దడం, ఒకే డోర్ నంబర్‌లో 10 కంటే ఎక్కువ మంది ఓటర్లు నమోదు చేసుకున్నవారు,'0' ఇంటి నంబర్ తో ఉన్న ఓటర్లు , ఒకే ఇంటి సంఖ్య లో పది మందికి పైబడి ఉన్న ఓటర్లు, 100 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ఓటర్లు తదితర అంశాల సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సంకీర్త సవరణ-2024 అత్యంత పారద ర్శకంగా చేపట్టి ఎక్కడ ఎటువంటి ఫిర్యాదుకు తావివ్వకుండా ఖచ్చిత త్వంతో రూపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, ఆర్‌డిఒలు ఎం.ముక్కంటి వసంతరాయుడు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత శాఖ అధికారి జివి.సత్యవాణి, జిల్లా పరిషత్ సిఇఒ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ. 52 కోట్లతో అభివృద్ధి పనులు

వెల్ల సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి వేణు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలో రూ.52 కోట్ల అభివృద్ధి పనులు చేశామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు ఆయన మంగళవారం గ్రామంలో రూ.1కోటి 68లక్షల విలువగల భవనాలు ప్రారం భోత్సవం కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల్లో వెల్ల గ్రామానికి వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు రూ.52 కోట్లు వెచ్చించామన్నారు. గ్రామానికి రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల ప్రతిపాదనలతో ఆమోదంలో ఉన్నాయని త్వరలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతు ందని అన్నారు. కార్యక్రమంలో రామచంద్రపురం మండల ఎంపిపి అంబటి భవాని, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, జెడ్‌పిటిసి సభ్యుడు మేర్నిడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, శ్రీధర్, సర్పంచ్ సూరిబాబు ప్రజాప్రతినిధులు తోపాటు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల వెల్ల గ్రామానికి చెందిన యువకులు హైదరాబాదులో మరణించిన కుటుంబాలకు ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయల చెక్కును ఆయా కుటుంబ సభ్యులకు మంత్రి వేణుచేతుల మీదుగా అందజేశారు.

ఆస్పత్రిలో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వాస్పత్రిలో ప్రతీ వారం ఆరోగ్య మేళా

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట ప్రభుత్వాస్పత్రిలో ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఆయుష్మాన్ భవ అనే కార్యక్రమంలో ప్రతివారం ఆరోగ్య మేళాలను నిర్వహిస్తారని ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగేంద్ర ప్రసాద్. తెలిపారు. మంగళవారం ఆయన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగు ద్వారా జాతీయ ఆరోగ్య మిషన్ ఆయుష్మాన్ భవ కార్యాచరణ మార్గదర్శకులు ఈనెల 17 నుంచి వచ్చే నెల రెండవ తేదీ వరకు కొన్ని సూచనలు జారీ చేశారన్నారు ఎబి-హెచ్‌డబ్ల్యూసి స్థాయిలో వీక్లీ హెల్త్ మేళాలు జరగాలని, ప్రసూతి గైనకాలజీ పీడి యాట్రిక్స్ సర్జరీ ఇఎన్‌టి ఐ వంటి విభాగాల్లో నిపుణుల సేవలను అందించ డానికి మెడికల్ కాలేజీలు రొటే షన్‌లో సిహెచ్‌ఓఎస్ స్థాయిలో వీక్లీ హెల్త్ మేళాలు నిర్వహించాలన్నారు. సైకియాట్రిక్ మొదలై నవి ఆర్థో జనరల్ పైన పేర్కొన్న వాటిని దష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో నిపుణుల సేవలతో హెల్త్ మేళాలను సమన్వయం చేసి ప్లాన్ చేయాలని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మరియు సెకం డరీ హెల్త్ డైరెక్టర్‌లు తెలిపారన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తపేట ఎంపిపి మార్గన గంగాధర్ రావు, కొత్తపేట యూత్ అధ్యక్షలు సలాది బ్రహ్మాజీ, కో ఆప్టెడ్ సభ్యులు షేక్ బడేమియా, పల్లి దిలీప్, సిహెచ్ సి వైద్యులు పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి

ప్రజాశక్తి - ఆలమూరు

గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తూరు సెంటర్లో ఫంక్షన్ హల్ నందు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి పౌష్టికాహార వారోత్సవాలు ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చిర్ల మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం దష్ట్యా, పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగా పుట్టాలనే ఆలోచనతో, పేద వర్గాల మహిళలకు పౌష్టికాహార లోపాలతో ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు. అనంతరం అంగన్ వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, మాజీ ఎంపపి తోరాటి రాంబాబు, ఎఎంసి చైర్మన్ వై.నాగేశ్వరరావు, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, సిడిపిఒ శారద, జిల్లా వెల్ఫేర్ కోఆర్డినేటర్ అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సేవలు ఎనలేనివి

అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహణలో టీచర్లు, హెల్పర్లు సేవలు ఎనలేనివని ఎంపిడిఒ కె.జాన్ లింకన్, సిడిపిఒ పి.శారద అన్నారు. మండలంలోని కొత్తూరు సెంటర్లో ఉన్న ఫంక్షన్ హాల్ నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలు నియోజకవర్గ స్థాయిలో వారి పర్యవేక్షణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి, ఎఒ రామ్ స్వరూప్, ఇఒపిఆర్‌డి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన బ్లడ్ బ్యాంక్ కేంద్రాన్ని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రక్తదానమే ప్రాణదానంగా భావించి దాతలు సహకారంతో ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేసుకోవడం గొప్పవిషయంఅన్నారు బ్లడ్ బ్యాంక్ ద్వారా రామచంద్రపురం నియోజకవర్గంతో పాటు అనపర్తి, మండపేట నియోజకవర్గం ప్రజలు వీటి సేవలనువినియోగించుకోవచ్చు అన్నారు. హాస్పిటల్ లో డయాలసిస్ సెంటర్ తో పాటు ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మంత్రి వివరించారు. కార్యక్రమంలో రామచంద్రపురం పురపాలక సంఘం అధ్యక్షురాలు గాదంశెట్టి శ్రీదేవి, ఎంపిపి అంబటి భవాని, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ తో పాటు రక్తదాన కేంద్రం ఏర్పాటుకు సహకరించిన దాతలు, స్థానికప్రజాప్రతినిధులు,అధికారులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎం ఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు సత్తాల దుర్గారావు ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్ లు ధరించి నిరసన దీక్షలు చేపట్టారు. దీక్షా శిబిరాన్ని ఎంఆర్‌పిఎస్ నాయకులు తొత్తరమూడి నరసింహారావు ప్రారంభించారు. నాయకులు పలివెల రాంబాబు, చేట్ల విద్యాసాగర్,వంగలపూడి నరసింహమూర్తి, జొన్నాడ సత్యనారాయణ తదితరులు దీక్షలు చేపట్టారు. వివిధ పార్టీల నాయకులు పాల్గొని దీక్షలకు సంఘీభావం తెలిపారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై హర్షం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మహిళా రిజర్వేషన్ బిల్లు కేంద్రం కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల మత్స్యకార మహిళా సంఘం అధ్యక్షురాలు యాట్ల రోజా రాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ రిజర్వేషన్ ఆమోదం వలన పార్లమెంటులోనూ అసెంబ్లీ లోనూ 33శాతం మహిళలు అడుగు పెడతారని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. మహిళా బిల్లుకు ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వానికి మహిళల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె వివరించారు.

కమిటీలదే వినాయక మండపాల భద్రత బాధ్యత

ప్రజాశక్తి-అమలాపురం

వినాయక మండపాల వద్ద పూర్తి భద్రత ఉత్సవ కమిటీలదేనని అమలాపురం డిఎస్‌పి అంబికా ప్రసాద్ అన్నారు. పట్టణంలోని వివిధ ఉత్సవ నిర్వాహకులతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. నిమజ్జనం సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించా లన్నారు. బాణా సంచా కాల్చేం దుకు అనుమతి తీసుకోవాలని అన్నారు. కార్యక్రమం లో ఇంఛార్జి పట్టణ సిఐ వీరబాబు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని చెముడులంకకు చెందిన ఆవాల రాజు ఇటీవల అకాల మరణం పొందారు. దీంతో వైఎస్ఆర్ బీమా ద్వారా రూ.లక్ష మంజూరు అయింది. మంగళవారం తక్షణసాయంగా రూ. 10 వేలు బాధిత కుటుంబానికి సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఇప్పటికే అతని భార్య అంగన్వాడి ఆయాగా పనిచేస్తుందని బాధిత కుటుంబానికి ఏ విధమైన సాయం కావాలన్నా అన్ని విధాల ఆదుకుంటానని సర్పంచ్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సెక్రెటరీ గణేష్, ఎఎంసి డైరెక్టర్ వీర వెంకటరావు, వార్డ్ మెం బర్ చిన్న వెంకయ్య, వాలంటీర్స్, సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఫ్యాన్ల బహుకరణ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం గ్రామంలోని 11 అంగన్వాడీ కేంద్రాలకు దాత మేకా కాశీ విశ్వనాథం సోమవారం ఫ్యాన్లు బహుకరించారు .ఈ సందర్భంగా తన అభ్యర్థన మేరకు కాశీ విశ్వనాథం ఈ ఫ్యాన్లను అందజేసినట్లు గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో దాత కాశీ విశ్వనాథం ,సర్పంచ్ శ్రీనివాస్, నామాల అచ్యుతరామయ్య , కొరి పెల్ల శ్రీనివాస్ ,వట్టికూటి వీర్రాజు, అంగన్వాడీలు, తదితరులు, పాల్గొన్నారు.

నిధుల కేటాయించాలని అగ్రిగోల్డ్ బాధితుల వినతి

వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ సభ్యులు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపు అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోనున్నట్లు స్పష్టమైన ప్రకటన చేసి నిధులు కేటాయింపు చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ శీలం లంకేశ్వరుడు అన్నారు. ప్రతి నియోజకవర్గంలోని ఎంఎల్ఎలకు వినతి పత్రాలు అందజేయాలని రాష్ట్ర అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు నిచ్చింది. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వినిపే విశ్వరూప్, పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు క్యాంపు కార్యాలయాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి కే సత్తిబాబు ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. మంత్రి, ఎమ్మెల్యేలు అందుబాటులో లేకపోవడంతో వారి పిఎలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు డిపాజిటర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద ఉన్న కేసును రోజువారి విచారణ జరిపించి పరిష్కరించాలని,కోర్టు పరిధి నుండి తప్పించాలని అన్నారు. కంపెనీ ఆస్తులన్నిటికీ ప్రభుత్వం పూర్తిస్థాయి రక్షణ కల్పించాలన్నారు.

ఘనంగా వికాస్ పుట్టినరోజు వేడుకలు

పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి-అంబాజీపేట

వైసిపి నియోజకవర్గ ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు తనయుడు యువ నాయకులు వికాస్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఆ పార్టీ నాయకులు నియోజవర్గంలో ఘనంగా నిర్వహించారు. నక్కా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వికాస్‌కు గజమాల వేసి కేక్‌కట్ చేశారు.. అంబాజీపేట బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మండల శాఖ ఆధ్వర్యంలో వికాస్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించి పేదలకు దుస్తులు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో చైర్మన్ గుత్తుల నాగబాబు ఆధ్వర్యంలో వికాస్ పూజలు నిర్వహించారు. అనంతరం వికాస్‌కు వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని వికాస్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచారు.

కొనసాగుతున్న టిడిపి నిరసన దీక్షలు

పి.గన్నవరం సెంటర్ లో మహిళలు నిరాహారదీక్షలు

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి ఏడో రోజుకు చేరుకున్నాయి. **మండపేట** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం నాటికి 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అనంతరం వివిధ వర్గాల నుండి సంతకాలు, అభిప్రాయాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. తదితరులు పాల్గొన్నారు. కౌన్సిలర్లు సిరంగు జ్యోతి, కాళ్లకూరి స్వరాజ్య భవాని, గోశాల సుజాత, తాపేశ్వరం సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరి, వల్లూరి ఇందిరా రాణి తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు. ఈ నిరాహారదీక్ష చేపట్టిన నాయకులకు మండపేట పట్టణ, మండల, గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో వచ్చి వారికి సంఘీభావం తెలిపారు. **అమలాపురం** చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా అమలాపురం పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం కొనసాగాయి. తెలుగు యువత, టిఎన్‌టియుసి, వాణిజ్య విభాగం, సాంస్కతిక విభాగం, వికలాంగుల విభాగంతో కలిసి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, టౌన్ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, రూరల్ అధ్యక్షులు మల్లుల పోలయ్య, అల్లవరం అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు,రాష్ట్ర కార్యదర్శి పెచెట్టి చంద్రమౌళి,రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రీ రామస్వామి తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా గుమ్మిలేరులో టిడిపి శ్రేణులు సామూహిక నిరాహార దీక్ష మంగళవారం చేపట్టారు. పలువురు ప్రముఖులు శిబిరం దగ్గరికి వచ్చి సంఫీుభావం తెలియజేశారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావుకి, రాష్ట్ర టిడిపి లీగల్ ఎస్‌సి సెల్ కార్యదర్శి సునీల్ కుమార్, ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు బుంగ సంజయ్, నియోజకవర్గ స్థాయిలో హాజరైన జనసేన, టిడిపి శ్రేణులకు గుమ్మిలేరు టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. **మామిడికుదురు(పి.గన్నవరం)** చంద్రబాబు కు అండగా మహిళాశక్తి నిలుస్తుందని జిల్లా తెలుగు మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి మట్టపర్తి భారతి అన్నారు.చంద్రబాబు అక్రమ అరెస్టు ను నిరసిస్తూ పి.గన్నవరం సెంటర్ లో మంగళవారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. పి.గన్నవరం సర్పంచ్ బొండాడ నాగమణి, మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి, గరం సర్పంచ్ జాలెం రమణకుమారి, నియోజకవర్గ మహిళా నాయకులు, పాల్గొన్నారు.

గుమ్మిలేరులో టిడిపి శ్రేణుల రిలే నిరాహార దీక్ష

మండపేటలో టిడిపి నాయకుల రిలే నిరాహార దీక్ష

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి శివారు జగ్గంపేట వైపు వెళ్లే దారిలో దాబా వద్ద మంగళవారం గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 సమయంలో శరవణ కృష్ణ టీ, దాబా హోటల్ వద్ద 70 ఏళ్ల గుర్తు తెలియని వద్ధుడు చనిపోయినట్టు విఆర్ఒ కృష్ణ ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ వై.గణేష్‌కుమార్ తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసినవారు గండేపల్లి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. 08852-294100, 9440904841 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

పది మంది జూదరుల అరెస్ట్

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని గంగవరం గ్రామ శివారు పేకాట స్థావరంపై ఎస్ఐ అబ్దుల్ నబీ సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరు బైకులు, రూ.40,900 నగదును స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. పది మందిని అరెస్టు చేశామన్నారు.

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని ఎస్ఎస్.పట్నం -లచ్చిరెడ్డి పాలెం రహదారిలో సారా తరలిస్తున్న సి హెచ్.నాగేశ్వరరావును మంగళవారం అరెస్టు చేశామని ఎస్ఐ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

మద్యం బాబులకు రూ.90వేల జరిమానా

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మద్యం సేవించి వాహనాలు నడిపిన తొమ్మిదిమందిని అదుపులోకి తీసుకుని కాకినాడ కోర్టుకు తరలించగా వారికి న్యాయమూర్తి రూ.90వేల జరిమానా విధించారని సిఐ కె.దుర్గాప్రసాద్ చెప్పారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. సోమవారం రాత్రి సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 9 మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నారు. కలగపుడి చిన్న, కాకడ రవిశంకర్, పిల్లి సూర్యనారాయణ, మోర్త రాము, యర్రంశెట్టి రాజేష్, బొమ్మిడి రవితేజ, శ్రీనుబాబు, దుర్గాప్రసాద్, బెజవాడ వీరాస్వామిలను అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున జరిమానా విధించారని తెలిపారు.

ఆకతాయిలకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం సెంటర్లో ఆకతాయిలను పోలీసులు అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. సోమవారం సామర్లకోటలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందనలో జిల్లా మానవ హక్కుల సంఘం నాయకులు చేసిన ఫిర్యాదులపై స్థానిక పోలీసులు స్పందించారు. మంగళవారం సాయంత్రం పాఠశాలలు, కళాశాలలు వదిలిపెట్టే సమయంలో పెద్దాపురం సిఐ అబ్దుల్ నబీ, స్థానిక సిఐ కె.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో రేస్ బైక్లు నడుపుతున్న యువకులను, అధిక వేగంతో వెళ్తున్న యువకులను, ర్యాగింగ్‌కు పాల్పడుతన్న వారిని అదుపులోకి తీసుకున్నారు. కౌన్సిలింగ ఇచ్చి యువకులను హెచ్చరించారు. ఈ దాడుల్లో ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అస్వస్థకు గురైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట రైల్వే స్టేషన్‌లో ఈ నెల 17న ప్లాట్‌పాంపై అస్వస్థతకు గురైన గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. రైల్వే పోలీసుల కథనం మేరకు ఈ నెల 17న రైల్వే స్టేషన్‌లో ఫిట్స్‌తో స్పృహకోల్పోయిన గుర్తుతెలియని వ్యక్తిని చికిత్స నిమిత్తం 108లో కాకినాడ జిజిహెచ్‌కు తరలించామన్నారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. మృతుని వయస్స 50 ఏళ్లు ఉండొచ్చని, ఎత్తు 5.8 అడుగులు ఉన్నాడన్నారు. తెలుపు రంగు చాయను కలిగి ఉన్నాడని తెలిపారు. శరీరంపై లుంగీ, చొక్కా ఉందన్నారు. ఈ ఏమేరకు కేసు నమోదు చేశామని రైల్వే ఎస్ఐ బొట్టా లోవరాజు తెలిపారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి

ఆలమూరు : అనారోగ్యంతో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన జొన్నాడ సెంటర్లో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు గుర్తు తెలియని 70 ఏళ్ల వృద్ధుడు కొంతకాలంగా జొన్నాడ సెంటర్ సమీపంలో బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజులుగా మతిస్థిమితం సరిగ్గా లేదు. మంగళవారం ఆరోగ్యం క్షీణించి తారకరామ కాలనీ సమీపంలో మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనునాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలించారు.

కుమారుని మృతిపై ఫిర్యాదు

మామిడికుదురు : తమ కుమారుని మృతికి కోడలే కారణమని కొల్లు వీరపండు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పాశర్లపూడి బాడవకు చెందిన కొల్లు సాయికుమార్(24), రాజేశ్వరి ప్రేమ వివాహం చేసుకున్నారు.వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇటీవల కాలంలో సాయికుమార్, రాజేశ్వరి మధ్య వివాదాలు తలెత్తాయి. రాజేశ్వరికి వివాహేతర సంబంధం ఉండటమే దీనికి కారణమని వీరపండు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో భార్యాభర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో సాయికుమార్‌ను రాజేశ్వరి చెంపపై కొట్టడంతో అతను మృతి చెందాడని తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని నగరం ఎస్ఐ సురేష్ తెలిపారు.

యువకుడిపై ఫోక్సో కేసు నమోదు

సీతానగరం : మండలంలో రఘుదేవపురం రవీంద్ర కాలనీకి చెందిన యువకుడు (20)పై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. అదే కాలనీలో బిసి కులానికి చెందిన బాలిక(17)పై అత్యాచారం చేశాడని బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, సెంట్రల్ డిఎస్‌పి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.చిరంజీవి తెలిపారు.

యానాం వార్తలు

నష్టపరిహారం కోసం మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలో ఉన్న 13 గ్రామాల మత్స్యకారులకు ఒఎన్‌జిసి చమురు సంస్థ చెల్లించాల్సిన నష్టపరిహారం తక్షణమే బాధితులకు అందించాలని మంగళవారం మత్స్యకార నాయకులు మల్లాడి సత్తిబాబు అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్థానిక పరిపాలనాధికారి కార్యలయం సమీపంలో జెండా స్తంభం వద్ద ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మల్లాడి సత్తిబాబు, అర్ధాని దినేష్, మల్లాడి బీరాస్వామి, పి.రాంబాబు, లంకే జాన్, ధూళిపూడి మధు, పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, లంకే నాగూరు తదితరులు మాట్లాడారు. చమురు సంస్థల కార్యకలాపాల వల్ల మత్స్యకారులు ఉపాధిని కోల్పోతున్నారన్నారు. వారికి పరిహారంగా పుదుచ్చేరి ప్రభుత్వానికి చమురు సంస్థ అందించిన రూ.75 కోట్లను వడ్డీతో సహా తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనవసరమైన నిబంధనలతో పరిహారం చెల్లింపులో జాప్యం తగదన్నారు. పరిహారం అందక మత్స్యకారులు ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బుధవారం జరగబోయే పుదుచ్చేరి అసెంబ్లీ సమావేశాల్లో ఈ పరిహారంపై ప్రకటన చేయాలని కోరుతున్నారు. అనంతరం ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి అరుల్ ప్రగాశంకి వినతిపత్రం అందించారు.

'స్కైవిజన్' లైవ్ ప్రసారాలు ప్రారంభం

ప్రజాశక్తి - యానాం

రెండున్నర దశాబ్దాలుగా సేవలందిస్తున్న స్కై విజన్ మాస్టర్ ఛానల్ వినియోగదారులకు మరిన్ని మెరుగైన ప్రసార సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు స్కై విజన్ అధినేత డివి.రాజు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగించి స్కై విజన్ సేవలు అందిస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని స్కై విజన్ కేబుల్ వినియోగదారులకు చేరవేసేందుకు శాటిలైట్ చానల్స్‌కు దీటుగా లైవ్ కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామన్నారు. లైవ్ కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా ఒక వాహనాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మాజీ మంత్రి మల్లాడి కష్ణారావు దీన్ని ప్రారంభించారన్నారు.

హంస వాహనంపై పిల్లారాయస్వామి

ప్రజాశక్తి - యానాం

గణపతి నవరాత్రులు పురస్కరించుకొని యానాంలో వినాయక చవితి వేడుకలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యానాం పిల్లారాయ స్వామి వారి ఉత్సవాల్లో భాగంగా కాపు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హంస వాహనంపై పిల్లారాయస్వామిని మంగళవారం రాత్రి ఊరేగించారు. యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం, నల్లా వెంకన్న, నల్లం రాము, సత్యనారాయణ, జయరాం, ప్రకాష్,కుమార్, కాపు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్కేటింగ్ రింగ్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక స్టేడియం రూ.9 కోట్లతో నిర్మిస్తున్న స్కేటింగ్ రింగ్, స్టేడియం నిర్మాణపు పనులను కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారపూడి చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. సెప్టెంబర్ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు.కాకినాడ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులు ఫ్రూటీ కుమార్ గోదావరి కళాక్షేత్రం, ముత్తా గోపాలకష్ణ ఫ్లై ఓవర్ బ్రిడ్జి, స్కేటింగ్ రింగ్ స్టేడియంలను ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, జెఎస్ఇఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, నాయకులు అజ్జు, రెడ్డి శ్రీను, ఇనుకొండ పట్టాభిరామయ్య, ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

స్ట్రీట్ లైట్ పనుల ప్రారంభం

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ పరిధిలోని స్ట్రీట్ లైట్ పనులను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మున్సిపల్ ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబులు మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పట్టణ ప్రజల సౌకర్యార్థం గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.3.50 లక్షలతో14 విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు అమరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో 21 వార్డు వైసిపి ఇంచార్జ్ కంది నాగ శ్రీదేవి, కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, కౌన్సిలర్లు కొవ్వాడ బేబీ అప్పన్నబాబు, శెట్టి కళ్యాణి, వైసిపి పట్టణ అధ్యక్షులు ముమ్మిడివరపు బాపిరాజు, ఎంసీ డైరెక్టర్లు కొప్పిరెడ్డి పద్మావతి, షేక్ మస్తాన్, విద్యుత్ శాఖ డీఈఈ జి.తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

తాపేశ్వరం 'శ్రీచైతన్య'లో ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరం శ్రీచైతన్య స్కూల్లో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థుల చేత "ఫుడ్ ఫెస్టివల్ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు శాఖాహారం, మాంసాహారం, ఆకుకూరలు, పండ్లు, డ్రైఫ్రూట్స్, జంకఫుడ్ లాంటి వివిధ పదార్థాలను ప్రదర్శించి వేటిని మనం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామో వేటిని తీసుకుంటే అనారోగ్యం పాలవుతామో తోటి విద్యార్థులకు తెలియజేశారు. రీజనల్ ఇన్చార్జ్ నరేష్ మాట్లాడుతూ తమ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే పోషక విలువలతో కూడిన ఆహారపదార్థాలు తీసుకోవడం వాటి ద్వారా వచ్చే ఉపయోగాలను తెలియజేసే విధంగా ప్రతి ఏడాది కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాము, డీన్ అరుణ్, సి-ఇన్చార్జ్ సతీష్, ప్రైమరీ ఇన్చార్జ్ ఉమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన న్యాయవాదికి సన్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

శ్రీహరిని సత్కరిస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

జొన్నాడకు చెందిన న్యాయవాది చెరుకూరి నాగ వెంకట శ్రీహరికి రసాయన శాస్త్రంలో రీసెర్చ్ ద్వారా డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పార్టీ శ్రేణులతో హాజరై శ్రీహరిని స్వగృహంలో అభినందించి సత్కరించారు. ఇటీవల డాక్టర్ సివి నరసింహారావు ప్రిన్సిపల్ పరిశోధకులు పర్యవేక్షణలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ - కేంద్ర పొగాకు పరిశోధన సంస్థలో శ్రీహరి రసాయనశాస్త్రంలో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా సాధించారు. ఉపసర్పంచ్ నాంద్ర నాగ మోహన్ రెడ్డి, గొలుగూరి ఈశ్వర్ రెడ్డి, తమలంపూడి ఈశ్వర్ రెడ్డి, తాడి శ్యాం సుందర్ రెడ్డి, తాడి వెంకటరెడ్డి, గరగ కృష్ణ, తమలంపూడి జగన్, నల్లమిల్లి జ్యోతిరెడ్డి, తదితరులు శ్రీహరిని అభినందించిన వారిలో ఉన్నారు.

'నడక నానీల' 100వ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

విజయవాడలో మహాకవి బోయి భీమన్న జయంతి సభ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. అమలాపురానికి చెందిన సాహితీవేత్త, నడక కవి నల్లా నరసింహమూర్తి రచించిన 'నడక నానీలు' 100వ పుస్తకాన్ని రాష్ట్ర పర్యటక సాంస్కతిక యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్కె.రోజా ఆవిష్కరించారు. సమాజ ఆరోగ్యం కోసం తెలుగు సాహిత్యంలోనడక అంశంపై 100 పుస్తకాలు రచించడం విశేషం అని కవి నల్లా నరసింహమూర్తిని ఆమె ప్రశంసించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, మహాకవి బోయి భీమన్న సతీమణి హైమావతి, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ వెల్లంపల్లి శ్రీనివాసరావు అధికార భాషా సంఘం అధ్యక్షులు టి. విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పెద్దాపురం : పెద్దాపురం నవోదయ విద్యాలయలో 9,11 తరగతులకు సంబంధించి ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కె.రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలలో చదివిన విద్యార్థులు దీనికి అర్హులన్నారు. అభ్యర్థులు 2009 మే 1 నుంచి 2011 జులై 31 మధ్య జన్మించి, ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 9వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హులన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న 2007 మే 1 నుంచి 2009 జులై 31 మధ్య జన్మించిన విద్యార్థులు 11వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హులన్నారు. అర్హులైన విద్యార్థులు అక్టోబర్ 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 10న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'పై అవగాహన సదస్సు

గోకవరం : మండలంలోని రంప ఎర్రంపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎఎన్ఎం విశ్వనాథం, గ్రామ సచివాలయం కన్వీనర్ పాటి రాంబాబు మాట్లాడుతూ అక్టోబర్ 3 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు, వాలంటీర్లు, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు దంగేటి వెంకటరత్నం, నక్క పాండురంగ, వైసిపి నాయకులు తోట్ట సత్యనారాయణ, దాకారపు ధర్మరాజు, గండికోట రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

దేవరపల్లి :కృష్ణపాలెం గ్రామంలోని అంబేడ్కర్ వద్ధాశ్రమం వృద్ధులకు సామాజిక విశ్లేషకులు, కాలమిస్ట్ సుంకవల్లి సత్తిరాజు తన తండ్రి సుంకవల్లి కొండయ్య 14 వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకవల్లి సత్తిరాజు మాట్లాడుతూ ఇప్పటివరకూ విద్యా సంబంధిత కార్యక్రమాలకు, విద్యార్థులకు, యువతకు మోటివేషన్ విషయంలో కృషి చేశానని, తన రచనా వ్యాసంగాలను ప్రతీ ఒక్కరూ చదవాలన్నారు. ఆశ్రమంలోని అనాథలకు, వద్ధులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. నల్లజర్ల మండలంలోని దూబచర్ల, పుల్లలపాడు, ముసుల్ల గుంట గామాల్లోని వికలాంగులకు, నిరుపేదలకు తండ్రి జ్ఞాపకార్థం అన్నదానం చేసినట్లు సుంకవల్లి సత్తిరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకురాలు జి.శ్యామల పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

గోకవరం : ఎస్‌సి వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం రిలే నిరహారదీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పెరవలి పండు మాట్లాడుతూ మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్ష ఉద్యమాన్ని చేపట్టామని అన్నారు. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని, వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు చింతాటి శ్రీను, డానియల్, డోకు బుర్ర విజయ్, రాజా, అనిల్, ఆనంద్, అరసాల శ్యామలరావు, బాతు ఆనంద్, చిన్ని, సురేష్, కిషోర్, గోపి, చిట్టిబాబు రంజిత్ చిన్ని పండు కుమార్ బాబు, వీరబాబు పాల్గొన్నారు.

సచివాలయాలు... ప్రగతికి సోపానాలు

ఏలేశ్వరం : సచివాలయాలు గ్రామీణ ప్రగతికి సోపానాలని ఎంపి వంగా గీత్ అన్నారు. ఎర్రవరంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశాక, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అనంతరం గ్రామంలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు ఎన్.రామకుమారి, సర్పంచ్ బి.అప్పల రాజు, నాయకులు ఎన్.సత్యనారాయణ, లక్ష్మణరావు, బి.అరవిందకుమార్ తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పెద్దాపురం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మంగళవారం కట్టమూరు పంచాయతీ కార్యాలయం వద్ద నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఎంపిడిఒ బి.అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు పథకాల ద్వారా సహాయం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఈ సభలో జడ్‌పిటిసి సభ్యులు జి.సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, ఎంపిటిసి సభ్యులు ఉప్పటి ప్రసాద్, మండల కో-ఆప్షన్ సభ్యులు బిక్కిన శేషకుమారి, వై.అనంతలక్ష్మి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో ఆర్‌డిఒ ఎంఎస్‌విబి.వసంతరాయుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించి ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ప్రక్రియకు సంబంధించి అన్ని అంశాలపై సమీక్షించారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో పారదర్శకంగా, ఓటర్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ -2024 ప్రశాంత వాతా వరణంలో సజావుగా సాగుతోందని తెలిపారు. ఈ సర్వే వివరాలను ప్రతి వారం జరిగే సమావేశాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరుగుతోందన్నారు. ఏవైనా సందేహాలున్న నివత్తి చేయడం జరుగుతుందని ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిఎస్‌పి తరపున పి.శ్రీనివాస్, వైసిపి తరపున ఎస్‌వి.చంద్రశేఖర్, టిడిపి తరపున బడుగు సత్యనారాయణ, సిపిఎం తరపున కారం వెంకటేశ్వరరావు, బిజెపి తరపున డి.రాజేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపునకుమార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM

ARBEP No.01 of 2021 In AC No: 35 of 2014

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy** ...D Hr.

Vs

Chode Venkateswar rao & another ...JDrs

2nd JDr: Guthula Surya Chandra Rao, S/o.Veera Raghavulu, C/o.Rtd. A.S.I House, Brundavanam Colony, Vedureswaram, Ravulapalem.

The above named D Hr company has instituted the above ARB.EP against you, and the same stands posted to **22-09-2023 at 10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any,failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//

D.V.V.S.Murthy,
Advocate, Amalapuram
98483 44577
Amalapuram
Dt.19-09-2023

పెద్దాపురం పురపాలక సంఘం

ఇంజినీరింగ్ విభాగం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 108/2022-E1 తేదీ: 19-09-2023

పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో 8 పనులు, 15వ ఆర్థిక సంఘం 2021-22 నిధులతో 5 పనులు, సాధారణ నిధులతో 14 పనులను మొత్తం రూ. 80,06,800/- లతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

For 18 Works:
బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్‌లైన్) : ది. **16-09-2023** తేదీ సాయంత్రం **8.00** గం॥ల నుండి
బిడ్ దాఖలు ముగింపు తేదీ : ది. **25-09-2023** తేదీ సాయంత్రం **5.00** గం॥ల వరకు

For 9 Works:
బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్‌లైన్) : ది. **19-09-2023** తేదీ సాయంత్రం **8.00** గం॥ల నుండి
బిడ్ దాఖలు ముగింపు తేదీ : ది. **25-09-2023** తేదీ సాయంత్రం **5.00** గం॥ల వరకు

ఇతర వివరములు : www.tender.apeprocurement.gov.in
Phone Nos. 9849905811, 9849907062

సం/- **కమిషనరు**
పెద్దాపురం పురపాలక సంఘం

గ్రామపంచాయతి కార్యాలయం, ఆదుర్రు

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

రి.క. నెం.5/23 తేది:19-09-2023

టెండరు ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, ఆదుర్రు గ్రామపంచాయతికి సంబంధించిన 2023-24 సం॥రంలో ఈక్రింది పేర్కొనబడిన పనులు చేయుటకు సీలు టెండర్లు ది. 22-09-2023 సం॥ తేదీ శుక్రవారం ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 2 గం॥ల వరకు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 3 గం॥లకు హాజరు కాబడిన టెండరుదార్లు సమక్షంలో సీలు టెండర్లు తెరువబడును. సదరు పనులుకు ధరావత్తు సొమ్ము చెల్లించి సీలు టెండర్లు వేయబడును. ఇతర వివరములకు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనుల వివరములు	అంచనా విలువ	ధరావత్తు
1.	ఏటిగట్టు నుండి భూపతి సహదేవుడు ఇంటి వరకు మట్టితో ఎత్తు చేసి లెవిలింగ్ చేయుట గురించి	1,40,000/-	7000/-
2.	గ్రామంలో గల ఒసి, బిసి, శ్మశానవాటిక మట్టితో లెవిలింగ్ చేయుట గురించి	1,50,000/-	7500/-
3.	గ్రామపంచాయతి కార్యాలయం ఆవరణ మట్టితో లెవిలింగ్ చేయుట	40,000/-	2000/-
4.	వీధి విద్యుత్ దీపములు విడిభాగములు సప్లై చేయుటకు		200/-

సం/- **బళ్ళ శ్రీనివాసరావు**
సర్పంచ్
గ్రామపంచాయతి, ఆదుర్రు

బి.వి.వి.సత్యనారాయణ
పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, ఆదుర్రు

పాఠశాలలో ఉప విద్యాశాఖాధికారి తనిఖీలు

ప్రజాశక్తి - కడియం

రాజమహేంద్రవరం ఉప విద్యాశాఖాధికారి వివివిఎస్ఎన్ఎస్ఎస్‌బిఎల్ నారాయణ స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలు, డైరీలు, మిడ్ డే మిల్ రిజిస్టర్లు, అలాగే నాడు నేడు పనులను పరిశీలించారు. విద్యా సంవత్సరంలో చేపట్టాల్సిన అంశాలను ఉపాధ్యాయులకు గుర్తు చేశారు. 8, 9 తరగతుల విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లను ఉపయోగించాలని, నూతనంగా ఇంగ్లీష్ బోధనలలో ప్రవేశపెట్టిన టోఫెల్ విషయాలను విద్యార్థులకు బోధన చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజనం చేసి సంతప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో క్లాసు లీడర్లకు, పరీక్షల్లో టాపర్లుగా నిలిచినవారిని ప్రోత్సహిస్తూ బ్యాడ్జీలు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ పర్యటనలో ఎంఈఒ వి.లజపతిరాయ్ పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, ఏడిద గ్రామానికి చెందిన కూనిశెట్టి మహేష్‌కుమార్, S/o. ఆనందరావుకు చెందిన పాస్‌పోర్టు ది. 04-09-2023వ తేదీన మండపేట నుంచి ఏడిద వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. పాస్‌పోర్టు నెంబర్ **R2799145.** దొరికినవారు ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.

కూనిశెట్టి మహేష్‌కుమార్
S/o. ఆనందరావు, డోర్ నెం. 3-62, మధువనం
ఏడిద, మండపేట మండలం- 533234
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9389221606

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 99/2023

Between:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాచవరం తరుపున, బ్రాంచ్ మేనేజర్, సెగల్ భూషన్ దేవ్, మాచవరం, అనపర్తి కోర్టు పరిధి, రాయవరం మండలం, కోనసీమ జిల్లా. **-వాది**

మరియు

1. మదన దుర్గ, W/o. లేటు పున్నం రుద్ర గణపతి, గృహిణి, 31 సంవత్సరాలు, డోర్ నెం. 7-96, రాయవరం (V) & (M), కోనసీమ జిల్లా. ***-1వ ప్రతివాది***

పై నెంబరు బాకీ రికవరీ మొత్తం **రూ. 7,19,210/-లు** నిమిత్తం అనగా మీ భర్త గారు అయిన పున్నం రుద్ర గణపతి గారు వారి జీవిత కాలంలో వాది నుంచి తీసుకున్న అప్పు కట్టని పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం ది. 4-10-2023వ సంవత్సరం తేదీన పై కోర్టు వారు ముందు ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు మేరకు)

కె.వి.సుబ్బారెడ్డి
వాది తరపున న్యాయవాది
కొమరిపాలెం, సెల్: 9949035905

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, రామచంద్రాపురం కోర్టులో

I.A. No. 145/2022 in O.S. No. 68/2022

Between:
ద్వారంపూడి వీర రాఘవరెడ్డి ***-వాది/పిటీషనర్***

మరియు

R-1: కర్లగుంట వాణి,
W/o. కర్లగుంట సాంబమూర్తి (లేటు)
R-2: కర్లగుంట భవ్యాక్షిత,
D/o. కర్లగుంట సాంమూర్తి (లేటు)
R-3: కర్లగుంట శ్రీ హర్షిత,
D/o. కర్లగుంట సాంబమూర్తి (లేటు)
డోర్ నం. 2-54, హౌస్ ఆఫ్ వుర్ల సుబ్బదాసు మాస్టర్, గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్క సందు, పల్లంట్ల రోడ్, దేవరాపల్లి విలేజ్, దేవరాపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా. ***-ప్రతివాదులు/రెస్పాండెంట్స్***

పై నెంబరు గల దావాలో వాది/పిటీషనర్ మీకు కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం దావా సమన్లు కోర్టు నుండి మరియు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా పలుమార్లు మీకు పంపడం జరిగినది. మీరు నోటీసును తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని శ్రీ కోర్టు వారు పుత్తర్వులు ఇస్తూ **ది. 22-09-2023 సం॥ తేదీ వాయిదా రోజు ఉదయం 10.30 ని॥** లగాయతు మీరు గాని, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల సదరు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం వాయిదా తేది: 22-09-2023

పి.ఎస్.రవిశంకర్ (P.S.R.S)
అడ్వకేట్, రామచంద్రాపురం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, రామచంద్రాపురం కోర్టులో

O.S. No. 68/2022

Between:
ద్వారంపూడి వీర రాఘవరెడ్డి ***-వాది***

మరియు

D-1: కర్లగుంట వాణి,
W/o. కర్లగుంట సాంబమూర్తి (లేటు)
D-2: కర్లగుంట భవ్యాక్షిత,
D/o. కర్లగుంట సాంమూర్తి (లేటు)
D-3: కర్లగుంట శ్రీ హర్షిత,
D/o. కర్లగుంట సాంబమూర్తి (లేటు)
డోర్ నం. 2-54, హౌస్ ఆఫ్ వుర్ల సుబ్బదాసు మాస్టర్, గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్క సందు, పల్లంట్ల రోడ్, దేవరాపల్లి విలేజ్, దేవరాపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా. ***-ప్రతివాదులు***

పై నెంబరు గల దావాలో వాది మీకు కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం దావా సమన్లు కోర్టు నుండి మరియు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా పలుమార్లు మీకు పంపడం జరిగినది. మీరు సమన్లను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయమని శ్రీ కోర్టు వారు పుత్తర్వులు ఇస్తూ **ది. 22-09-2023 సం॥ తేదీ వాయిదా రోజు ఉదయం 10.30 ని॥** లగాయతు మీరు గాని, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల సదరు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం వాయిదా తేది: 22-09-2023

పి.ఎస్.రవిశంకర్ (P.S.R.S)
అడ్వకేట్, రామచంద్రాపురం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

దాబాల్లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

సుంకరపాలెం జంక్షన్‌లోని 216వ నెంబర్ జాతీయ రహదారి చెంతన ఉన్న పలు దాబాల్లో అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించారు. ఈ తనిఖీల్లో కాకినాడ డివిజన్ ఫుడ్ కంట్రోల్ అధికారి కెవి.సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT: Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM

ARBEP No.444 of 2021 In AC No: 956 of 2020

Between:
Shriram Transport Finance Co. Ltd., Amalapuram Branch, rep by its GPA holder B.Srinivas Reddy .....D Hr.

Vs

Naidu Ramesh & others ...JDrs
2nd JDr: Karri Vijay Kumar, S/o.Narasimhachari, D.No: 4-6, Sanjeevayya Colony, Kokkiraya Kalavagattu, Sakhinetipatli.

The above named DHr company has instituted the above ARB.EP against you, and the same stands posted to **09-10-2023** at 10.30 A M for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at **10.30 AM** and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//

D.V.V.S.Murthy,
Advocate, Amalapuram
98483 44577
Amalapuram
Dt.19-09-2023

నోటీసు

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పిఠాపురంవారి కోర్టులో

O.S. No. 36/2023

Between:
గంగుమళ్ళ అర్జునరావు ...వాది

మరియు

కొప్పిశెట్టి వరలక్ష్మి ...ప్రతివాది

టు : ప్రతివాది :
కొప్పిశెట్టి వరలక్ష్మి, W/o. చక్రరావు
హిందూ, వయస్సు 50 సం॥లు, గృహిణి, డో.నెం. 8-30, రామాలయం రోడ్, విరవాడ గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు గల దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నివర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయునందున పై నెంబరు గల దావా **ది. 26-09-2023న** వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై దావా మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు ||

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.19-9-2023 పిఠాపురం. సెల్: 9848006149

నోటీసు

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పిఠాపురంవారి కోర్టులో

I.A. 87/2023 in O.S. 36/2023

Between:
గంగుమళ్ళ అర్జునరావు ...పిటీషనర్ / వాది

మరియు

కొప్పిశెట్టి వరలక్ష్మి ...రెస్పాండెంట్ / ప్రతివాది

టు : రెస్పాండెంట్ :
కొప్పిశెట్టి వరలక్ష్మి, W/o. చక్రరావు
హిందూ, వయస్సు 50 సం॥లు, గృహిణి, డో.నెం. 8-30, రామాలయం రోడ్, విరవాడ గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు గల దావాలో మీ మీద దాఖలు చేసుకున్న పిటిషన్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయునందున పై నెంబరు గల పిటిషన్ **ది. 26-09-2023న** వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటిషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు ||

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.19-9-2023 పిఠాపురం. సెల్: 9848006149

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 424/2021 in A.S. No. 126/2018

Between:
1, Simhadri Ganga Bhavani
2, Simhadri Radha Bhargavi
(The 2nd petitioner being minor represented by her mother the 1st petitioner)
...Petitioners/ Appellants

AND

Simhadri Satyanarayana and Others
...Respondents

R-1: Simhadri Satyanarayana, S/o. Veerraju, Hindu, aged 39 years, Business, resident of Takurpalem, Gokavaram Mandal, East Godavari District.
R-4: Pasala Vara Lakshmi @ Rani, W/o. Venkata Ramana, Hindu, aged 49 years, House-wife, resident of Near Panchayathi Office, Chinthala Namavaram, Rajanagaram Mandal, East Godavari District.
...Respondents 1 and 4

పై నెంబరు పిటిషన్‌లో 1 మరియు 4 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 16-10-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **పి.నందకిషోర్**
14-9-23 అడ్వకేట్, రాజమండ్రి